RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం


తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

సంపుటి :18 | సంచిక : 296 | సంపాదకులు : కంచర్ల సందీప్ కుమార్ | ప్రచురణ : విశాఖపట్నం | 1-9- 2026 | పేజీలు : 8 | వెల : 2/- రూ ॥

VOLUME: 18 | ISSUE : 296 | EDITOR:KANCHERLA SANDEEP KUMAR | PUBLISHED: VISAKHAPATNAM | 1-9-2026 | PAGES: 8 | PRICE : 2/- RS








## కరవు నేలపై కృష్ణమ్మ రాసిన

# కొత్త చరిత్ర

వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి కృష్ణా జలాలను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

పంచెకట్టులో కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు, హారతి.. సాష్టాంగ నమస్కారం

రాబోయే తరాల కోసం పనిచేస్తా, ఓట్ల కోసం కాదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి

ఇక మార్కాపురం టైం మొదలైందని, ఈ ప్రాంతం అన్‌స్టాపబుల్ అని వ్యాఖ్య

ఉద్యమకారుడు పూలసుబ్బయ్య కుటుంబ సభ్యులను సత్కరించిన చంద్రబాబు

తరువాయి 2లో..

# పదేళ్లలో చేయలేనిది రెండేళ్లలో చేశాం

## కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఫైర్

మూసారాంబాగ్ వద్ద కొత్త బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి

పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనిది రెండేళ్లలో చేసి చూపించామన్న సీఎం

కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని తీవ్ర ఆరోపణ

ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వెల్లడి



హైదరాబాద్, సిటిజన్ టైమ్స్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట - మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నూతనంగా నిర్మించిన వంతెనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో సాధ్యం కాని పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే

తరువాయి 2లో..

## ఒక్కరి దానం.. వేలమందికి

# నీడనిచ్చే మహావృక్షం

విశాఖ జిల్లాలో నారా లోకేశ్ పర్యటన

హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆలయాన్ని సందర్శించిన మంత్రి

హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ

ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనం ప్రారంభం

జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌కు ప్రారంభోత్సవం




విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్

"ఒక వ్యక్తి చేసిన దానం.. నేడు వేల మందికి నీడనిచ్చే మహావృక్షంగా మారింది. సివిల్ సొసైటీ, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఈ ప్రాంగణమే ఒక

తరువాయి 2లో..

# పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

## డిప్యూటీ సీఎం పవన్



అమరావతి, సిటిజన్ టైమ్స్

రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక

తరువాయి 2లో..

# పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ..

## ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ

న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ ప్రధాని నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు కిర్గిస్థాన్‌లో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది

తరువాయి 2లో..





## రోశయ్య విగ్రహావిష్కరణపై లోకేష్‌ను టార్గెట్ చేసిన తెలుగు శక్తి

### రాజకీయ వివాదం



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 31**

మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్‌తో ఆవిష్కరింపజేయడంపై తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం, రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో ఆధిపత్యం చాటుకునేందుకే ఈ నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. రోశయ్యకు ఉన్న 63 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పోలిస్తే 43 ఏళ్ల నారా లోకేష్ వయసు ఎంతో చిన్నదని, రోశయ్య సమకాలికులతో కాకుండా లోకేష్‌తో విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆర్యవైశ్యులకే కాక యావత్ తెలుగు జాతికే అవమానమని ఆయన మండిపడ్డారు. దివంగత కొణిజేటి రోశయ్య 1959లో ఆచార్య ఎన్.జి. రంగాతో కలిసి స్వతంత్ర పార్టీ ద్వారా రాజకీయ ప్రయాణం ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి 1968, 1974, 1980లలో శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక, ఆరోగ్య, ఆర్ అండ్ బి వంటి కీలక శాఖల మంత్రిగా విశేష సేవలందించిన ఆయన, వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా సేవలందించి పరిపాలనా దక్షుడిగా రోశయ్య ప్రత్యేక గుర్తింపు పొందారు.

## నాణ్యమైన విద్యే లక్ష్యంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ల ఏర్పాటు

### గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 31**

గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, వారికి అత్యుత్తమ విద్యను అందించేందుకే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ స్పష్టం చేశారు. సోమవారం విశాఖ కలెక్టరేట్‌లో గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి గౌతమి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌లతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం 6 సీఓఈలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీలకు మూడు, ఎస్టీలకు ఒకటి (మారికవలస), బీసీలకు రెండు కేంద్రాలను కేటాయించారు. విశాఖలోని మారికవలస బాలుర గురుకులంలో ప్రముఖ విద్యాసంస్థ 'ఫిజిక్స్ వాలా' ద్వారా ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన మొత్తం 600 మంది ఎంపీసీ, బైపీసీ మెరిట్ విద్యార్థులకు కో-ఎడ్యుకేషన్ విధానంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే గత ఏడాది సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతుల కోసం రూ.143 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రస్తుతం మారికవలసలో చదువుతున్న విద్యార్థుల విద్యా సంవత్సరం దెబ్బతినకుండా, తల్లిదండ్రుల పూర్తి సమ్మతితోనే సమీపంలోని శ్రీకృష్ణాపురం, ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేశామని స్పష్టం చేశారు. మాడుగులకు చెందిన 39 మంది విద్యార్థులను వారి కోరిక మేరకే తిరిగి మారికవలసలోనే కొనసాగిస్తున్నామని, విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, విద్యార్థులను ఎవరూ తప్పుదోవ పట్టించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పోటెత్తిన అర్జీలు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 31**

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై మొత్తం 216 అర్జీలను సమర్పించారు. ఇందులో అత్యధికంగా జీవీఎంసీ పరిధిలోని సమస్యలపై 60 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు 20, పోలీసు విభాగానికి 20 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించి 116 వినతులు నమోదయ్యాయి. ?జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ఎం. విశ్వేశ్వరనాయుడు, డిప్యూటీ కలెక్టర్ టి. గోవిందు, అదనపు కమిషనర్ సత్యవేణిలు ప్రజల నుంచి స్వయంగా ఈ వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించేలా తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ హెచ్చరిక

### అక్టోబర్ 3న తుది ముసాయిదా ప్రచురణ వరకు అప్రమత్తంగా పనిచేయాలని నిర్దేశం

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 31:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అధికారులు మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. నోటీసుల జారీ, హియరింగ్‌ల నిర్వహణ, క్లెయిమ్స్ పెండింగ్ తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 27 నుంచి 31 వరకు హియరింగ్ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కువ పురోగతి సాధించిన ఏఈఆర్‌వోలతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బీఎల్‌వోలు, ఏఆర్‌వోలతో సమన్వయం చేసుకుని వేగంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తక్కువ పురోగతి సాధించిన అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే తీరు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జారీ చేసిన నోటీసులకు ఎప్పటికప్పుడు హియరింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈఆర్‌వోలు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఏఆర్‌వోలను అప్రమత్తం చేయాలన్నారు. ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యం, నిస్తేజాన్ని వీడాలని స్పష్టం చేశారు. అన్నింటినీ కలెక్టరే దగ్గరుండి పర్యవేక్షించాలనే భావన నుంచి అధికారులు బయటకు



రావాలని, జిల్లా స్థాయిలోని ఉన్నతాధికారులు బాధ్యత తీసుకుని నాయకత్వం వహించాలని సూచించారు. ఈ సమీక్ష అనంతరం ప్రతి ఒక్కరూ 50 శాతానికి మించి పురోగతి సాధించేలా పనిచేయాలని ఆదేశించారు.

**ఫారం--6, ఫారం--7 దరఖాస్తులపై దృష్టి**

కొత్త ఓటర్ల నమోదుకు వచ్చిన ఫారం-6 దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారం-7 దరఖాస్తుల తాజా స్థితిని కూడా పరిశీలించి అవసరమైన చర్యలు




చేపట్టాలని ఆదేశించారు. అక్టోబర్ 3న తుది ముసాయిదా ప్రచురించే వరకు ఎవరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో విశ్రాంతి తీసుకునే పరిస్థితి ఉండకూడదని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, అప్పగించిన పనులను చురుగ్గా, బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, అదనపు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఆనందపురం వద్ద ఘోర ప్రమాదం


### లారీని ఢీకొని కారులో చెలరేగిన మంటలు.. టెక్కీ సజీవ దహనం

### నాలుగు రోజుల క్రితమే గృహప్రవేశం..

### అంతలోనే రోడ్డు ప్రమాదంలో యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి

### జాతీయ రహదారులు, సర్వీస్ రోడ్లపై నిబంధనలు పాటించని భారీ వాహనాలు..

### వెలుగుచూస్తున్న భద్రతా లోపాలు






**ఆనందపురం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 31**

జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒడిశా గునుపూర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పోలాకి అమర్నాథ్ పాత్రో (28) కారులోనే సజీవ దహనమయ్యారు. పరదేశిపాలెంలో కొత్తగా కొనుగోలు చేసిన ఫ్లాట్‌లో ఈ నెల 27నే గృహప్రవేశం చేసిన అమర్నాథ్, ఆదివారం సాయంత్రం స్నేహితులను కలిసేందుకు టాటా నెక్సాన్ కారులో బయటకు వెళ్లారు.

?సోమవారం తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో ఆనందపురం-పెందుర్తి సర్వీస్ రోడ్డులోని సత్తరువు జంక్షన్ వద్ద అమర్నాథ్ ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో భారీగా మంటలు చెలరేగడంతో బయటకు రాలేక ఆయన ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. తల్లి ప్రశాంతి పాత్రో ఫిర్యాదు మేరకు ఆనందపురం ఎస్ఐ పి. శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**హైవే ప్రమాదాలకు కారణాలు -- భద్రతా లోపాలు:** అవగాహన లేని పార్కింగ్ – వేగ నియంత్రణ లోపం. సర్వీస్ రోడ్లపై సరైన ఇండికేటర్లు, రేడియం స్టిక్కర్లు లేకుండా భారీ వాహనాలు నెమ్మదిగా వెళ్లడం లేదా అకస్మాత్తుగా నిలపడం వల్ల వెనుక వచ్చే వాహనదారులకు ముందున్న వాహనం స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

**రహదారి లైటింగ్ లేకపోవడం**

రాత్రి వేళల్లో ప్రధాన రహదారులు, సర్వీస్ రోడ్లలో సరైన వీధి దీపాలు లేకపోవడం, మితిమీరిన వేగం ప్రాణాంతకంగా మారుతున్నాయి.

# దేవస్థానం అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేతో చర్చ

### -స్థానిక సంస్థల ఎన్నికలపైన మంతనాలు..

**సింహాచలం,సిటిజన్ టైమ్స్ , ఆగష్టు 31:**

భారతీయ జనతా పార్టీ శాసనసభ్యుడు నడుకుడితి ఈశ్వరరావును సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు మధుపాడ సన్యాసిరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యేతో సుదీర్ఘంగా చర్చించారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం, ఇప్పటికే కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిసింది. సింహాచలం క్షేత్రానికి దేశవ్యాప్తంగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో దేవస్థానంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు సమాచారం. భక్తుల రాకపోకలు, క్యూలైన్లు, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి చర్యలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. దేవస్థానం అభివృద్ధికి అవసరమైన చర్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సన్యాసిరావు ఎమ్మెల్యేను కోరినట్లు సమాచారం. మరోవైపు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. సింహాచలం, పరిసర ప్రాంతాల్లో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల సమన్వయం, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ వంటి అంశాలపై ఇరువురూ చర్చించినట్లు సమాచారం. స్థానికంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం ద్వారా భాజపాకు మరింత బలం చేకూర్చే అంశాలపైనా చర్చించినట్లు



తెలిసింది. ప్రజా సమస్యలు, దేవస్థానం అభివృద్ధి అంశాలతో పాటు స్థానికంగా రాజకీయ పరిస్థితులపై కూడా ఎమ్మెల్యే ఈశ్వరరావుతో సన్యాసిరావు చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింహాచలం ప్రాంత అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దేవస్థానం పాలకవర్గం సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర భాజపా సామాజిక మాధ్యమాల జోనల్ ఇన్‌చార్జి వేమూరు మహేష్, సింహాచలం భాజపా మండల కార్యదర్శి కె. వరప్రసాద్ పాల్గొన్నారు. దేవస్థానం అభివృద్ధి, స్థానిక సమస్యలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఈ భేటీకి రాజకీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

## విశాఖలో కాలుష్య నియంత్రణపై పీసీబీ ప్రత్యేక దృష్టి

### పారిశ్రామిక ప్రగతి--పర్యావరణ రక్షణే లక్ష్యం

### పరిశ్రమల విస్తరణకు సహకరిస్తూనే పర్యావరణ పరిరక్షణకు కఠిన నిబంధనలు అమలు.

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజలకు జవాబుదారీగా ఏపీపీసీబీ కార్యాచరణ

### బోర్డు సభ్యుడు పంచకర్ల సందీప్.



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 31:**

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తూనే, పర్యావరణ పరిరక్షణలో ఎలాంటి రాజీ పడేది లేదని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్ స్పష్టం చేశారు. పారిశ్రామిక ప్రగతి, పర్యావరణ సమతుల్యత రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ-అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పీసీబీ సరికొత్త కార్యాచరణతో, ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీగా పనిచేస్తోందని సందీప్ తెలిపారు. విశాఖ నగరంలో కాలుష్య స్థాయిలను ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతికతతో పర్యవేక్షిస్తున్నామని, నిబంధనలు అతిక్రమించే పరిశ్రమలపై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో కాలుష్య నివారణకు జీవీఎంసీ, పంచాయతీరాజ్, మైనింగ్, పరిశ్రమల శాఖ, విద్యాశాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు, ప్రస్తుత పరిశ్రమల విస్తరణకు పూర్తి సహకారం అందిస్తూనే, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రత విషయంలో పీసీబీ నిరంతరం నిఘా ఉంచుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

### శ్రీకాకుళం ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్, ఆగష్టు 31**

శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, మోసపూరిత కేసులకు సంబంధించి మొత్తం 63 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టప్రకారం తక్షణ విచారణ చేపట్టి పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకుండా తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరశంఖం

## ఏడు రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పోరాటానికి పిలుపు - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి





**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగుస్టు 31**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరశంఖం పూరించింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తిమ్మాజీపేట, బిజినపల్లి, నాగర్ కర్నూల్ రూరల్, టౌన్, తెలకపల్లి, తాడూర్ మండలాల నుంచి ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఏడు రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తామని ఆశలు కల్పించిందని, నేడు వాటి అమలులో విఫలమైందని అన్నారు. ఇచ్చిన హామీలు ఏమిటి, ఎన్ని అమలు చేశారు, ఎన్ని చేయలేదు, చేయని హామీల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు ఏమిటో ప్రతి గ్రామంలో అధికారిక గణాంకాలతో సహా వివరించాలన్నారు. ప్రతి రోజు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై చర్చ కార్యక్రమం చేయాలని, ప్రతి మండల స్థాయి నాయకుడు తన పరిధిలోని గ్రామాలను నిరంతరం సందర్శించాలని సూచించారు. జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, కేవలం కార్యక్రమం నిర్వహించడం కాదు, ప్రజా సమస్యకు పరిష్కారం వచ్చే వరకు పోరాటం కొనసాగించాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ పథకాల పరిస్థితి, పెండింగ్ ప్రయోజనాలపై మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు, నోటిఫికేషన్ల సమస్యలపై, రైతుల రైతు బంధు, రుణమాఫీ, సాగునీరు, ఎరువులు, కరెంటు సమస్యలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు గ్రామంలో ఉండాలి, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండాలి, గ్రామ స్థాయిలో పార్టీ బలపడితేనే రేపు అధికారంలోకి రాగలమని అన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద గిరిజన విద్యార్థినికి అండగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

## వరుసగా రెండో ఏడాది 50 వేల ఆర్థిక సహాయం



**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగస్టు 31**

పేదరికం ఏ బిడ్డ భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదు, ముఖ్యంగా గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదివి జీవితంలో ఎదగాలనే లక్ష్యంతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచారు. తాడూర్ మండలంలోని పర్వతాయిపల్లి తండాకు చెందిన ముడావత్ సత్యం కుమార్తె ముడావత్ అనూషకు హైదరాబాద్ లోని శ్రీ హిందూ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత సీటు వచ్చింది. అయితే ఆర్థిక ఇబ్బందుల వల్ల వసతి గృహ రుసుము కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. తన ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా గత ఏడాది 22-08-2025న మొదటి సంవత్సరం రుసుము కింద 50 వేల రూపాయలు అందజేశారు. మళ్లీ ఈ రోజు రెండో సంవత్సరం వసతి గృహ రుసుము కోసం 50 వేల రూపాయల చెక్కును విద్యార్థిని అనూషకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందిగామ అభివృద్ధికి ప్రత్యేక నిధులపై ఎమ్మెల్యే వినతి

### కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసిన ప్రభుత్వ విప్



**అమరావతి: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 31:**

నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరారు. నందిగామలో ఆధునిక సౌకర్యాలతో నూతన పోస్టల్ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నందిగామ--గుడిమెట్ల రహదారి విస్తరణకు సీఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి అభివృద్ధి ద్వారా పరిసర ప్రాంతాల్లోని 13 గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని వివరించారు. రాష్ట్ర--కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో నందిగామకు మరిన్ని అభివృద్ధి పనులు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు సౌమ్య తెలిపారు.

# ఆలయ నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ

### ఎస్. యానాం ఆంధ్రా గోవా కోకో బీచ్‌లో శ్రీ సత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అరుణ దంపతులు



**ఉప్పలగుప్తం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

ఎస్. యానాం ఆంధ్రా గోవా కోకో బీచ్ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు వారి ధర్మపత్ని అరుణ సోమవారం శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మికతతో పాటు పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న ఎస్.యానాం కోకో బీచ్ ప్రాంతంలో గ్రామ దేవత శ్రీ సత్తమ్మ తల్లి ఆలయం రూపుదిద్దుకోవడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. అమ్మవారి దివ్యాశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణంతో ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభ మరింత పెరుగుతుందని, రాబోయే రోజుల్లో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రాంగణంలో అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పర్యాటకరంగ అభివృద్ధికి తోడు ఆధ్యాత్మికతను కూడా జోడించి ఎస్. యానాంను మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో దౌర్జన్యం - యాదవ కుటుంబానికి అన్యాయం

## మంతటిగడ్డలో సొంత స్థలంలో కాంగ్రెస్ పేరుతో దిమ్మె నిర్మాణం - బాధితుల ఆరోపణ






**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగుస్టు 31**

నాగర్ కర్నూల్ జిల్లాలో దౌర్జన్య ఘటన వెలుగులోకి వచ్చింది. మంతటిగడ్డలో యాదవ కుటుంబానికి చెందిన సొంత స్థలంలో వివాదం చోటుచేసుకుంది. తమ ప్లాట్ లో కాంగ్రెస్ పార్టీ పేరుతో అక్రమంగా దిమ్మె నిర్మించారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఎర్రమోని సలేశ్వరం అనే వ్యక్తి ప్లాట్ ను ఎలా అమ్ముతావో చూస్తా, నీ అంతు చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడుతూ దౌర్జన్యంతో తమ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుడు నాగరాజు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై నాగరాజు యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ పెద్దలకు ఫిర్యాదు చేశారు. దీంతో బాధిత కుటుంబానికి అండగా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు నిలిచారు. నాగర్ కర్నూల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకుని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కాశన్న యాదవ్, జిల్లా అధ్యక్షులు లాలూ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు మూర్తి యాదవ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. తమ సొంత స్థలానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది. స్థల వివాదంపై అధికారులు స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని యాదవ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు.

# రహదారిలో ప్రమాదం



**కుమ్మరి కుంట: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 31:**

ఎన్టీఆర్ జిల్లా, ఏ కొండూరు మండలంలో విషాదం, కొండూరు క్రాస్ రోడ్డు విస్సన్నపేట రహదారిలో ప్రమాదం.కుమ్మరికుంట్ల వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఘటన, నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జిపై బైక్‌తో సహా పడిన వాహనదారుడు.మద్యం మత్తులో వాహనం నడిపి ఉండొచ్చని పోలీసుల అనుమానంమృతుని వద్ద మద్యం సీసా లభ్యం కావడంతో మద్యం ప్రభావం వల్లే దారి తప్పి బ్రిడ్జిలో పడ్డాడని గుర్తింపు.రాత్రి వేళ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికుల అనుమానం ఉదయం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు..మృతుడి గుర్తింపుపై ఆరా తీస్తున్న పోలీసులు..

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజా దర్బార్లో 39 వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

ప్రజల కష్టాలు, సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపటానికి వేదికగా ప్రజా దర్బార్ ఉపయోగపడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. సోమవారం రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం 39 అర్జీలు అందాయి.రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను ప్రజలు సమర్పించారు.ప్రతి అర్జీని మంత్రి సుభాష్ స్వయంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి వద్దకే ప్రభుత్వం చేరువ కావాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.



ప్రజల కష్టాలు, అవసరాలను తెలుసుకోవడానికి ప్రజా దర్బార్ వేదికగా నిలుస్తోందని, ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని మంత్రి పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# మాతృభాష ప్రాధాన్యాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలి..

### రావులపాలెం సి ఆర్ సి లో జరిగిన వేమన శతకం శతక పద్య సహస్ర గళార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..

**రావులపాలెం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

వేమన చెప్పిన నీతిని మనం అనుసరించాలని, అప్పుడే తెలుగువాడిగా సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా రూపొందుతామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం ప్రగతి భారతమ్ ట్రస్టు, పెరవలి మాతృభాషా పరిరక్షణ సేవా సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో 1008 మంది చిన్నారులకు 108 వేమన పద్యములు రావులపాలెం చిన్నం సుబ్బిరెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం వేమన శతకం శతక పద్య సహస్ర గళార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ భాజపా నాయకులు తమలంపూడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాతృభాష పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల చేత వేమన శతకాన్ని అవపోషణ పట్టించడం అభినందనీయమన్నారు. నేటి విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా, మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో, తెలుగు భాష గౌరవాన్ని, ఔన్నత్యాన్ని చాటి చెప్పడం కోసం గొప్ప కార్యక్రమాన్ని సి ఆర్ సి లో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో, తెలుగుదనం ఉట్టిపడే విధంగా హాజరు కావడం చూస్తే ముచ్చటేస్తుందన్నారు. వారితో వేమన పద్యాలను చదివించారు. వినయం, సత్ప్రవర్తన,నైతిక విలువలు వేమన శతకం వంటి శతకాలను చదవడం ద్వారా అలవాడతాయన్నారు. తెలుగు భాష గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల చేత "అన్ని భాషల కన్నా అమ్మ భాష మిన్న"అంటూ నినాదాలు చేయించారు. వేమన శతకంలోని ప్రతిపద్యాన్ని కంఠస్థం చేసి భావాన్ని అర్థం చేసుకొని పాటించినప్పుడే విద్యార్థులకు సత్ఫలితాలు అందుతాయన్నారు. మాతృభాష ప్రాధాన్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.



# రెచ్చగొట్టే ఫ్లెక్సీలు పెడితే కఠిన చర్యలు

## ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్

**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**



జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై శివకృష్ణ పర్యవేక్షణలో ఫ్లెక్సీ తయారీదారులు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బర్తడే వేడుకలు, లైసెన్సు లేని వాహనదారులు,పలు కాలేజీల విద్యార్థిని విద్యార్థులతో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడుతూ గంజాయి పై విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్స్ లేని వాహనాలు పై ఫైన్ వేయడం జరిగిందని, మైనర్స్ కి వాహనాలు ఇవ్వరాదని, వాహనాలు ఇచ్చిన నడిపిన, వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఫ్లెక్సీ తయారీదారులు లోగో తప్పనిసరిగా ముద్రించాలని, ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ కి ఆటంకం కలిగించిన, సైలెన్సర్లు తీసి న్యూసెన్స్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాణాసంచా( ఫైర్ క్రాకర్స్) కాల్చేందుకు, డీజే సౌండ్స్ ఏర్పాట్లకి అనుమతి లేదని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం -మార్కెట్ కమిటీ అభివృద్ధి సహకరిస్తా

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ -ఘనంగా కాకినాడ రూరల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**కాకినాడ, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**
**జిల్లా బ్యూరో ఇన్చార్జ్ నాగ శ్రీనివాస్**

దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కాకినాడ రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి సుభాష్ తెలిపారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ వ్యవసాయం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం సోమవారం కాకినాడ ఇంద్రపాలెంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)అధ్యక్షత వహించారు. నూతనంగా ఎన్నికైన కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం మహోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కూటమిలో పనిచేసిన అందరికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. గడచిన రెండున్నర ఏళ్ల హయాంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని అభివృద్ధితో ఐక్యంగా తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. గత వైసిపి హయాంలో అన్నదాతలను అన్ని విధాలుగా మోసం చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం, రైతులకు గిట్టుబాటు ధర, ఎరువులు పూర్తిస్థాయిలో



అందుబాటులో ఉంచడం వంటి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు చేసామన్నారు. రైతులు పండించిన పంటను ఆర్.బి.కే కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి 24 గంటల్లో రైతులు అకౌంట్లో సొమ్ము జమ చేసామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాసుమేను మంగ మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి



అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, రంబాల వెంకటేశ్వరరావు, చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు, కరప ఏఎంసీ చైర్మన్ ముద్రగడ్డ రమేష్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా నీటి సంఘం అధ్యక్షులు సునీల్, కుడా చైర్మన్ తలాటం సత్య, ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కుంభగిరిలో ఘనంగా రామాలయ శంకుస్థాపన





**బద్వేలు సిటిజన్ టైమ్స్: ఆగస్టు 31**

అట్లూరు మండలం కుంభగిరి గ్రామంలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏఎంసి డైరెక్టర్ కె. శివశంకర్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి బద్వేల్ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చిన్ని సుబ్బారావు, తిరువీధి హుస్సైనమ్మ, సుబ్బారావు, నాగేంద్ర, కార్యదర్శి చంద్ర తదితరులు పాల్గొన్నారు. రామాలయ నిర్మాణం శుభప్రదంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం ఏఎంసి డైరెక్టర్ కె. శివశంకర్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన అతిథులు, ప్రముఖులను శాలువాలతో సత్కరించి చిరు సన్మానం చేశారు. గ్రామంలో రామాలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా అభినందించారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**అధికారులకు కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ ఆదేశం**



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

సోమవారం అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, డీఆర్వో వి. సుబ్బారావు, డీఆర్డీఏ పీడీ డి. రాంబాబు, సమగ్ర శిక్ష ఏపీఓ మమ్మి, డీఎల్డీవో విజయలక్ష్మి తదితర అధికారులతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. పీజీఆర్ఎస్‌లో మొత్తం 185 అర్జీలు అందాయి. భూ రికార్డుల ఆన్‌లైన్ నమోదు, రీ-సర్వే, భూ ఆక్రమణలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మురుగుకాలువల్లో పూడికతీత, ఇంటి స్థలం, గృహ నిర్మాణం, పింఛన్లు, సదరం సర్టిఫికెట్లు, రోడ్ల మంజూరు తదితర సమస్యలపై ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు సూచిస్తూ, సమస్య స్వభావాన్ని బట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమస్యను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలన్నారు. ప్రజలు తమ సమస్యలను పీజీఆర్ఎస్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల కోసం 1100 టోల్‌ఫ్రీ నంబర్, 'మీకోసం' ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు తమ పరిధిలోని డివిజన్, మండల, స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో కూడా అధికారులకు తమ సమస్యలను సమర్పించుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముసునూరు మండలం ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ కమిటీల ఎన్నిక



**ముసునూరు:(సిటిజన్ టైమ్స్):ఆగస్టు 31**

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం చింతలవల్లి గ్రామంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ మండల కమిటీల నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముసునూరు మండలం ఇన్‌చార్జి అధ్యక్షుడు దుబ్బాకు దేవరాజు మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా ఎంఎస్‌పీ ఉపాధ్యక్షులు ముళ్ళపూడి వెంకటేశ్వరావు మాదిగ పాల్గొన్నారు. ఎంఆర్‌పీఎస్ బలోపేతం, మంద కృష్ణ మాదిగ చేపట్టిన పోరాటాలు, ఎంఆర్‌పీఎస్ సాధించిన విజయాలు, భవిష్యత్ పోరాటాలు, విద్య ప్రాధాన్యతపై నాయకులు వివరించారు. అనంతరం ముసునూరు మండలానికి నూతన ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ కమిటీలను ఎన్నుకున్నారు. ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు: మద్దాల బాబురావు మాదిగ ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు: దువ్వూరి లక్ష్మణరావు మాదిగ ఎంఆర్‌పీఎస్ ఉపాధ్యక్షులు: ముళ్ళపూడి రాము మాదిగ, గొల్లపల్లి ప్రసన్నకుమార్ మాదిగ ఎంఎస్‌పీ ఉపాధ్యక్షులు: మద్దాల మురళి మాదిగ, మేదూరి రవి మాదిగ, కుమ్ముకూరి రాంబాబు మాదిగ, సోంగా అంజయ్య మాదిగ ఎంఆర్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి: పల్లిపాము సతీష్ మాదిగ ఎంఎస్‌పీ ప్రధాన కార్యదర్శి: గండిపూడి బాబురావు మాదిగ అధికార ప్రతినిధులు: పల్లి శివరామ్ మాదిగ, పొదిల రాంబాబు మాదిగ ప్రచార కార్యదర్శి: సోదిమెళ్ళ సాయి చందు మాదిగ కోశాధికారులు: ముళ్ళపూడి సజయ్ మాదిగ, కంకట వెంకటరత్నం మాదిగ కార్యవర్గ సభ్యులుగా లక్కపాము సుధాకర్ మాదిగ, కొడవలి సతీష్ మాదిగ, తేనేటి రమేష్ మాదిగ, గొడవర్తి రవి మాదిగ, ముదునూరి శేషగిరి మాదిగ, కుమ్ముకూరు రాజా మాదిగ, పల్లిపాము చిట్టిబాబు మాదిగ, పల్లి కిషోర్ బాబు మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నూజివీడు నియోజకవర్గం ఇన్‌చార్జి దుబ్బాకు దేవరాజు మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు కలపాల విలియమ్స్ మాదిగ, ముసునూరు మండల మాజీ అధ్యక్షులు పల్లి కనకయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి డోలా ఆనంద్ మాదిగ, పల్లిపాము కుటుంబరావు మాదిగ, చింతలవల్లి గ్రామ మాజీ సర్పంచ్ పల్లిపాము జీవరత్నం మాదిగతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తే టిడిపి లో గుర్తింపు

## టీడీపీ కి జాలెం సుబ్బారావు చేసిన సేవలు ఎనలేనివని

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్

**మామిడికుదురు, సిటిజన్ టైమ్స్ ఆగస్ట్ 31**



తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికీ గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నగరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు జాలెం సుబ్బారావు నివాసం వద్ద ఇంటింటికి టిడిపి ముగింపు కార్యక్రమం జరిగింది... టిడిపి తలపెట్టిన ఈ కార్యక్రమం నిర్దేశించిన సమయానికి కంటే ముందుగానే నూరు శాతం సాధించి పీ గన్నవరం నియోజకవర్గంలోని నగరం గ్రామాన్ని ముందంజలో నిలపడం పట్ల జిల్లా ఉపాధ్యక్షులు, మొల్లేటి శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత జాలెం సుబ్బారావు నేతృత్వంలో పార్టీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా సకాలంలో పూర్తిచేసి నియోజకవర్గంలో తన మార్క్ పనితీరును కనబరిచిన సుబ్బారావు సేవలు ఎనలేనివని కొనియాడారు.. నగరం గ్రామం తెలుగుదేశం పార్టీకి అడ్డా అని మరోసారి రుజువు అయ్యిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన పలువురు కార్యకర్తలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తామని వారికి భరోసా ఇచ్చారు. కార్యకర్తలే టీడీపీకి బలమని వారి సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషిచేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు... ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. రెండేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు బోనం బాబు, నగరం గ్రామ మాజీ సర్పంచ్ జాలెం రమణకుమారి, స్థానిక హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ జాలెం ఉమా పార్వతి, మాజీ వార్ సభ్యులు మొల్లెటి శ్రీను, యూనిట్ ఇన్చార్జి కోళ్ల సురేష్ బాబు, విప్పర్తి సత్యనారాయణ,35 వ బూత్ కో కన్వీనర్ జాలెం రాజేష్,జాలెం వెంకటేశ్వర రావు,36 వ బూత్ కో కన్వీనర్ గుబ్బల మణికంఠ,37 వ బూత్ కన్వీనర్ ముజహార్ ఖల్మి అబ్బాస్,పితాని శ్రీవాణి,చెల్లుబోయిన బాపూజీ,39 వ బూత్ కో కన్వీనర్ మొల్లేటి పూర్ణ శ్రీనివాస్ (సందీప్ ) తదితరులు పాల్గొన్నారు..

# రెచ్చగొట్టే ఫ్లెక్సీలు పెడితే కఠిన చర్యలు

**ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్**




**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఆగస్టు31**

జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై శివకృష్ణ పర్యవేక్షణలో ఫ్లెక్సీ తయారీదారులు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బర్తడే వేడుకలు, లైసెన్సు లేని వాహనదారులు,పలు కాలేజీల విద్యార్థిని విద్యార్థులతో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడుతూ గంజాయి పై విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్స్ లేని వాహనాలు పై ఫైన్ వేయడం జరిగిందని, మైనర్స్ కి వాహనాలు ఇవ్వరాదని, వాహనాలు ఇచ్చిన నడిపిన, వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఫ్లెక్సీ తయారీదారులు లోగో తప్పనిసరిగా ముద్రించాలని, ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ కి ఆటంకం కలిగించిన, సైలెన్సర్లు తీసి న్యూసెన్స్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాణాసంచా( ఫైర్ క్రాకర్స్) కాల్చేందుకు, డీజే సౌండ్స్ ఏర్పాట్లకి అనుమతి లేదని తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి పై ప్రచారం

**మామిడి కుదురు సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

పాశర్లపూడి గ్రామం లో డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు, పెన్షన్స్ ,తల్లికి వందనం బస్సు ఫ్రీ సిలిండర్స్ గ్రామ అభివృద్ధి పై ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ మండలంధ్యక్షులు బోనం బాబు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి లిచుట్టుగుల్ల దుర్గావతి మాజీ ఎంపిటిసి సభ్యులు చుట్టుగుల్ల కిషోర్ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క త్రిమూర్తులు పసలపూడి నాగేశ్వరావు తోటపెద్దబ్బులు మరియు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.



# గురువును మించిన దైవం లేరు

## పదవీ విరమణ ఉద్యోగానికే గాని సేవకు కాదు -మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31:**

ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో పదవీ విరమణ చేయాల్సి ఉంటుందని, అయితే పదవీ విరమణ అనేది ఉద్యోగానికే గాని వ్యక్తిత్వానికి, సేవాభావానికి కాదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మనిషి సంపాదించుకున్న మంచి పేరు, చేసిన సేవలు, సమాజంపై చూపిన ప్రభావం శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. రామచంద్రపురం రూరల్ మండలం నరసాపురపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి మాచిరాజు పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "గురువును మించిన దైవం లేరు" అని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే గురువుల పాత్ర సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమని అన్నారు. ఉప్పలపాటి మాచిరాజు కేవలం ప్రధానోపాధ్యాయుడిగానే కాకుండా సామాజిక సేవకుడిగా కూడా విశేష గుర్తింపు పొందారని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యా ప్రమాణాల పెంపుదలకు విశేషంగా సేవలందించారని తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబొరేటరీని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ అధికారి డా.జయప్రకాష్ నారాయణతో కలిసి మంత్రి సుభాష్ ప్రారంభించారు. విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతుకు అదృష్టం క్వింటా రూ 4000



**కర్నూలు :(సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 31:**

రాష్ట్రం లో ఉల్లి రైతులకు అదృష్టం వరించింది. ఒక్కసారిగా రేట్లు పెరగడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వారాల కిందట క్వింటా రూ 2000 లోపు పలికిన రేటుతాజాగా కర్నూలు వ్యవసాయ మార్కెట్లో రికార్డు స్థాయిలో రూ 4000 పలికింది. కర్నూలు జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాలు ఉల్లిని పండిస్తున్నారు. మరోవైపు రిటైల్ మార్కెట్లో కిలో రేటు రూ 60-70చేరడంతో ప్రజలపై భారం పడుతుంది.

# దానాలన్నింటికన్నా అన్నదానం మిన్న

### ప్రముఖ దేవాలయాల్లో పలివెల ఉమా కొప్పులింగేశ్వర స్వామి ఆలయం ఒకటి...

### ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు...



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

దానాలన్నిటిలోనూ అన్నదానం మహోత్కృష్టమైనదిగా మన పురాణాలు తెలియజేస్తున్నాయని, దానాలు అన్నింటికన్నా అన్నదానం మిన్న అని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మన సాంప్రదాయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం పలివెల ఉమా కొప్పు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం ప్రారంభించి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా సోమవారం ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అధికారులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి చెందితే ఆ చుట్టుపక్కల ఉన్న అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పలివెల క్షేత్రం అత్యంత పురాతనమైన క్షేత్రమని, ఈ క్షేత్రంలో ప్రతిరోజు 500 నుంచి 600 మందికి, పర్వదినాల్లో అయితే 2వేల మంది వరకు దేవాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తూ భక్తులకు సేవలందించడం ప్రశంసనీయమన్నారు.అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు,మురళి, రాంబాబు,రామకృష్ణ, రావూరి వెంకటేశ్వరరావు, తాతాజీ బృందాన్ని, దాతలను ఆయన అభినందించారు. సమాజం బాగుండాలంటే దేవుని ఆశీస్సులు ఉండాలని ఆయన అన్నారు.ఆలయం అభివృద్ధి చెందితే గ్రామం సైతం అభివృద్ధి చెంది స్థానికులకు అనేక ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఆలయంలో రాజగోపురం నిర్మాణం మొదలయిందన్నారు,కోనేరు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యేను స్థానికులు అభినందించారు.

# గిరిజన అడవి బిడ్డని ఆహ్వానించిన స్పెయిన్

### అంతర్జాతీయ సదస్సుకి ఏజెన్సీ అడవి బిడ్డ -స్పెయిన్ దేశంలో లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు అప్పరాజుపల్లి గ్రామవాసి ప్రొఫెసర్ మోహన్ ధారావత్

**మహబూబాబాద్, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 31:**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అప్పలరాజు పల్లి దుబ్బ తండ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ తేజ నాయక్ కుమారుడైన మోహన్ దారావత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడం, మారుమూల ప్రాంతమైన దుబ్బ తండ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ ఉన్నత స్థాయికి చేరుకున్న మోహన్ దారావత్. అడవి ప్రాంతంలో బస్సులు లేకపోయినా ఇలాంటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో నేను ఏదో సాధించాలి అని గ్రామం నుంచి పట్టణానికి వచ్చి ఉన్నత చదువులు చదివి ప్రొఫెసర్ గా విద్యార్థులకు పాఠాలు చెబుతూనే అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, కుల, జాతి నిర్మూలణ కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్న మోహన్ ధరావత్ ని ప్రపంచ అంతర్జాతీయ వేదికలలో ప్రసంగించే అవకాశం కల్పించిన స్పెయిన్ యూనివర్సిటీ వారికి రుణపడి ఉంటానని మోహన్ ధరావత్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్ సోషియలాజికల్ అసోసియేషన్ (ఐఎస్ఏ ఆర్సీ 41)లోని రిసెర్చ్ కమిటీ ఆన్ సోషియాలజీ ఆఫ్ పాప్యులేషన్ తరఫున, స్పెయిన్ లో జరగబోయే అంతర్జాతీయ సదస్సులో వ్యక్తిగతంగా పాల్గొనవలసిందిగా టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో ఆచార్యులుగా పనిచేస్తున్న, అప్పరాజుపల్లి గ్రామం, మహబూబాద్ జిల్లాకు చెందిన డాక్టర్ మోహన్ ధారవత్ ని ఆహ్వానించడం మా గౌరవంగా భావిస్తున్నాము. యూనివర్సిటీ ఆఫ్ మాడ్రిడ్ నిర్వహించే ప్రపంచ ఉత్తర మరియు దక్షిణ దేశాల ప్రాంతాలలో జనాభా గతిశీలత నిర్మాణంలో మార్పులు, వలసలు మరియు మారుతున్న ప్రదేశాలు అనే పేరుతో నిర్వహించనున్న ఈ అంతర్జాతీయ సదస్సు 2026 సెప్టెంబర్ 10 మరియు 11 తేదీలలో, స్పెయిన్‌లోని కార్లోస్ ××× యూనివర్సిటీ ఆఫ్ మాడ్రిడ్, గెటాఫే క్యాంపస్ స్పెయిన్ లో జరిగే ఈ అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ మోహన్ దారావత్ కులం, వలసలు మరియు అసమానతలు ప్రపంచవ్యాప్తంగా కుల వ్యవస్థ కొనసాగింపు, కుల వ్యతిరేక ఉద్యమాలు అనే అంశం మీద ప్రసంగించబోతున్నారు. ఈ సదస్సులో పాల్గొనడానికి అయ్యే ప్రయాణ, వసతి, స్థానిక ఆతిథ్యం తో



పాటు అయ్యే ఇతర ఖర్చులను మాడ్రిడ్ విశ్వవిద్యాలయమే ప్రత్యేక గ్రాంట్ ను మంజూరు చేయబడింది. ప్రొఫెసర్ మోహన్ ధరావత్ దళితుల, బహుజనుల మరియు గిరిజన -ఆదివాసుల సమస్యల పైన పరిశోధనలు చేస్తూ వాటిని వివిధ అంతర్జాతీయ దేశాల వేదికలలో పాల్గొని ప్రసంగించడం జరుగుతుంది. ప్రొఫెసర్ మోహన్ కు దక్కిన ఈ అరుదైన గౌరవానికి గాను వారి స్నేహితులు, బందుమిత్రులు, శ్రేయోభిలాషులు మరియు అప్పరాజుపల్లి మరియు దుబ్బగూడెం గ్రామ ప్రజలు వారి కీర్తిని ప్రశంసించారు.


# ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం



**విజయవాడ: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు; 31**

విజయవాడ కలెక్టరేట్లో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమస్యలపై నాణ్యమైన పరిష్కారం అందించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడం ద్వారా జిల్లాను ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీషాపేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని 161 అర్జీలు స్వీకరించారు. వాటిలో రెవెన్యూ 46, పోలీస్ 23, పురపాలక పట్టణ అభివృద్ధి 23, పలు అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించిశాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ సూచించారు.

# ఏపీలో రైతులకు బిగ్ అలర్ట్.. ఇక ఎరువుల కొనుగోళ్లకు భూమి రికార్డుల లింక్!



**అమరావతి, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 31:**

కేంద్ర ప్రభుత్వం ఎరువుల కొనుగోలు, పంపిణీ వ్యవస్థలో కీలక మార్పులు చేస్తోంది. ఇకపై రైతులు కొనుగోలు చేసే ఎరువులను వారి భూమి, పంటల రికార్డులతో అనుసంధానించే విధానాన్ని తీసుకురానుంది. ఐ ఎఫ్ ఎమ్ ఎస్ - అగ్రి స్టాక్ ద్వారా రైతులు యాప్ లో బుక్ చేసుకుంటే క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. రిటైల్ దుకాణంలో కోడ్ స్కాన్ చేసి, భూమి వివరాలకు అనుగుణంగా ఎరువులు అందించనున్నారు. అలాగే ఎరువుల రవాణాను జిపిఎస్ తో ట్రాక్ చేయడం, సబ్సిడీ చెల్లింపులను డిజిటల్గా పర్యవేక్షించడం ద్వారా అక్రమాలు, కృత్రిమ కొరత, సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టాలని కేంద్రం భావిస్తోంది.

# స్థానిక సంస్థలు,చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

### దివ్యాంగ మహా సంఘటన్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

దివ్యాంగసాధికారత, సామాజిక విలీనత సాధనకై స్థానిక సంస్థలు చట్టసభలో దివ్యాంగులకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్ కల్పించాలని దివ్యాంగ్ మహా సంఘటన్ జాతీయ అధ్యక్షులు నందూరి రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పంచాయతీరాజ్ అతిధి గృహంలో పిడబ్ల్యుడి ఫెడరేషన్, దివ్యాంగ మహా సంఘటన్, కోనసీమ జిల్లా దివ్యాంగ జేఏసీ, విహెచ్పిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి దొడ్డిపట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి దివ్యాంగ నాయకుల సదస్సులో రమేష్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దివ్యాంగులు రెండో తరగతి పౌరులుగా జీవిస్తున్నారని దివ్యాంగుల హక్కుల చట్టం 2016 రాష్ట్రంలో సక్రమంగా అమలు చేయాలని, స్థానిక సంస్థలు, చట్టసభలతో పాటు స్వయం నిర్ణయాధికారం గల అన్ని సంస్థలలోనూ దివ్యాంగులకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్ కల్పిస్తేనే సమాజంలో సమానత్వం తో పాటు సాధికారత సాధ్యమని రమేష్ పేర్కొన్నారు. ముందుగా మూడు సంఘాల నాయకుల తో కలిపి పి.జి.ఆర్.ఎస్ లో దివ్యాంగుల డిమాండ్ల పత్రము జిల్లా కలెక్టర్ కు అందజేశారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో పెట్టిన దివ్యాంగుల పెన్షన్ల తో పాటు, అర్హులైన దివ్యాంగులందరికీ మొదటి ప్రాధాన్యతలో పెన్షన్లు మంజూరు చేయాలని,దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం ఐదు నుండి పది లక్షల వరకు 50 శాతం సబ్సిడీతో ఏ విధమైన బ్యాంకు హామీలు లేకుండా రుణములు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనముల మంజూరీలో 45 సంవత్సరాల వయోపరిమితిని 60 సంవత్సరాల వరకు పెంచాలని, ఇంద్రధనస్సులో భాగంగా హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని.,ప్రతి జిల్లాలోనూ దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని పేర్కొన్నారు. దివ్యాంగులకు వివాహంతో సంబంధం లేకుండా ఒంటరి దివ్యాంగులను కుటుంబంగా గుర్తించి ఇంటి స్థలం మంజూరు ఇంటి నిర్మాణము రేషన్ కార్డు మంజూరు చేయాలని, దివ్యాంగుల ఆకస్మిక మరణానికి ఐదు లక్షల రూపాయల ప్రభుత్వం పరిహారంగా గా వారి కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సు, కార్యక్రమాల్లో, పిడబ్ల్యుడి ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు కానూరు శంకర్రావు, కే. సుబ్రహ్మణ్యం, రాష్ట్రనాయకులు కొప్పిశెట్టి వెంకటప్రసాద్, జి కొండలరావు, మహా సంఘటన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్, జిల్లా జేఏసీ చైర్మన్ పెనుమాల నాగరాజు ఆల్ ఇండియా జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల కోటేశ్వరరావు, హక్కుల వేదిక అధ్యక్షులు నల్లమాటి లంక రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# విద్యుత్ సమస్యలు పై చర్యలు తీసుకోండి...

### జిల్లా విద్యుత్ శాఖ సమీక్షలో ఎంపీ హరీష్ బాలయోగి...

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు31**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి ఆ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో జరిగిన విద్యుత్ శాఖ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు లతో కలిసి పాల్గొన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన 1912 పిర్యాదులను గ్రామాల వారీగా విశ్లేషించి త్వరిగతిన పరిష్కార మార్గాలు చూపాలన్నారు. 327 కోట్ల వ్యయంతో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల వేగం పెంచాలన్నారు. విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపీ హరీష్ పేర్కొన్నారు.



# నల్లా సూర్య చంద్ర రావు వర్ధంతి వేడుకలు

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

దివంగత నల్లా సూర్యచంద్రరావు 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక మహిపాల వీధి లో నల్లా సూర్య చంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు అబ్బిరెడ్డి సురేష్, సూర్యచంద్రరావు తనయులు అజయ్, సంజయ్, బీజేపీ నాయకులు అయ్యాజీ వేమా, నల్లా పవన్ అమలాపురం వైయస్ఆర్ సీపీ యువజన అధ్యక్షులు దూడల ఫణి, అబ్బిరెడ్డి మూర్తి, పప్పోప్పుల తనీష్, గారపాటి బాలాజీ, నల్లా అభిమానులు పాల్గొన్నారు.



## చంద్రబాబు కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**పొదిలి, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిపిన పర్యటన కార్యక్రమానికి పొదిలి నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. సోమవారం నాడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పొదిలి ప్రాంతం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు.

## ప్రకాశం జిల్లాలో అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలి

- ఎస్ ఐ ఆర్ విధానంపై పూర్తి స్పష్టత ఇవ్వాలి
- కాంగ్రెస్ పార్టీ నేత బి.ఆర్. గౌస్ డిమాండ్



**ఒంగోలు, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

పశ్చిమ బెంగాల్‌లో చేపట్టిన ఎస్ ఐ ఆర్ (సర్) ప్రక్రియపై సుప్రీంకోర్టు ఓటర్ల పేర్ల తొలగింపు, అప్పీళ్ల పరిష్కారం, గణాంకాల పారదర్శకత తదితర అంశాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్న నేపథ్యంలో, ఏపీలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై ఎన్నికల సంఘం ప్రజలకు పూర్తి స్పష్టత ఇవ్వాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున గౌస్ పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో తొలగించబడిన ఓటర్ల సంఖ్య, నోటీసులు జారీ చేసిన ఓటర్ల సంఖ్యను గ్రామం, పోలింగ్ స్టేషన్, నియోజకవర్గం వారీగా పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రతి ఓటరు పేరు తొలగింపునకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేయాలని, పాత రికార్డుల్లోని స్పెల్లింగ్, వయస్సు, చిరునామా తదితర తప్పిదాలకు ప్రస్తుత ఓటర్లను బాధ్యులను చేయకూడదని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా ఎన్నికల సంఘం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ఓటర్లకు సులభమైన, పారదర్శకమైన అప్పీల్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తుందనే విమర్శలకు పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలు, వెలువడుతున్న నివేదికలు బలం చేకూరుస్తున్నాయని గౌస్ అన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## వెలుగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన నేతలు కార్యకర్తలు

**తాటిచెర్ల పంచాయితీ తో పాటు పరిసర పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో ప్రత్యేక బస్సులలో వెళ్లిన టిడిపి శ్రేణులు**



**కొమరోలు, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు సోమవారం కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో తాటిచెర్ల, దద్దవాడ,నల్లకుంట్ల తదితర పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ప్రత్యేక బస్సులలో తరలి వెళ్లారు. పశ్చిమ ప్రకాశం రైతులు, ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం వెలుగొండ ప్రాజెక్ట్ కు ప్రారంభోత్సవం చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకొని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపుమేరకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇంచార్జి పందన పోయిన భూపాల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ప్రత్యేక బస్సులలో తరలి వెళ్లారు. ఆ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పచ్చ చొక్కాలు, పచ్చ కండువాలు ధరించి, పచ్చ జెండాలు రెపరెపలాడిస్తూ తరలిరావడంతో గ్రామాలలో పండుగ వాతావరణం కనిపించింది.

# విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

### చెరుకుపల్లి సుబ్రమణ్యం ఆచారి -నేను హామీ ఇస్తున్నాను.. ఈ పదవికి న్యాయం చేస్తా

### పేద మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉంటాం

**కంభం , సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

విశ్వబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా చెరుకుపల్లి సుబ్రమణ్యం సూపర్ స్టార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కంభం లోని అప్సర ఎ.సి. కల్యాణ మండపంలో మార్కాపురం జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వబ్రాహ్మణ ప్రముఖుల ఆత్మీయ సత్కార సభ అత్యంత ఘనంగా వైభవంగా నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ కమ్మరిపల్లె మల్లికార్జున కిరణ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు మరియు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. విశ్వబ్రాహ్మణ సమాజ ఐక్యత, సంక్షేమం మరియు హక్కుల సాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**జిల్లాలోని మండలాల ఏకగ్రీవ మద్దతుతో అధ్యక్షుడి ఎంపిక**

సభ సమక్షంలో అధ్యక్షులు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించి, మార్కాపురం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా చెరుకుపల్లి సుబ్రహ్మణ్యం ఆచారి సూపర్ స్టార్ ను



ఎన్నుకున్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమం పట్ల ఆయనకున్న అంకితభావం, సేవాతత్పరతను గుర్తించి ఈ బాధ్యతను ఏకగ్రీవంగా అప్పగించినట్లు నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర జిల్లా, మండల స్థాయి నాయకులకు చెరుకుపల్లి సుబ్రహ్మణ్యం ఆచారి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ



సమాజానికి చెందిన పలువురు ప్రముఖులు తమ తమ రంగాల్లో విశేష సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఆశిస్తున్నాను. విశ్వబ్రాహ్మణ కుటుంబాల మధ్య ఆత్మీయతను పెంపొందించడంతోపాటు సమాజంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి సంఘం తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి పెడతానన్నారు. విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ప్రముఖుల తో తమ అభిప్రాయాలను తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. ఈ సభను దిగ్విజయం చేయడానికి అహర్నిశలు శ్రమించిన చెరుకుపల్లి సుబ్రహ్మణ్యం ఆచారి ఈ సమావేశానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి - జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి




**ఒంగోలు, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పిలుపునిచ్చారు. సోమవారం ఒంగోలు సమీపంలోని క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో "స్వీప్" నియోజకవర్గ స్థాయి ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అనేది రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా ఇంజనీరింగ్, ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు దేశ భవిష్యత్తును నిర్దేశించడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని, తద్వారా సమాజంలో నవ మార్పునకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను ఎన్నికల కమిషన్ అత్యంత సులభతరం చేసిందని, అర్హత కలిగిన యువత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ఎన్ వి ఎస్ పి లేదా పోర్టల్ ద్వారా ఇంట్లోనే ఉండి సులభంగా ఫారం-6 సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. 108-ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థల్లో ప్రత్యేక ఓటు నమోదు డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపిన ఆమె, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం ఓటు హక్కు పొందడమే కాకుండా, రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా, బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఒంగోలు ఆర్డీఓ చంద్ర శేఖర్ నాయుడు, ప్రభుత్వ అధికారులు, క్విజ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిగొండ పోరాటంలో డాక్టర్ ఏలూరి కృషిని అభినందించిన సీఎం చంద్రబాబు

**పెద్ద దోర్నాల, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభోత్సవం సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. గత రెండు దశాబ్దాలుగా వెలిగొండ ప్రాజెక్టు కోసం వివిధ వేదికలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలిచిన బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పోరాట స్ఫూర్తిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. సోమవారం దోర్నాల మండలం గంటావానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు తొలి దశను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డిని చంద్రబాబు ఆత్మీయంగా పలకరించి, వెలిగొండ కోసం ఆయన చేసిన సుదీర్ఘ పోరాటాన్ని అభినందించినట్లు తెలిసింది. వెలిగొండ ప్రాజెక్టు కోసం ఏలూరి రామచంద్రారెడ్డి గత 20 ఏళ్లుగా ప్రజలతో కలిసి నిరంతరం ఉద్యమాలు, సమావేశాలు, వినతులు, ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాజెక్టు పూర్తికి కృషి చేశారు. ప్రభుత్వాలు మారినా వెలిగొండ అంశాన్ని ప్రజా సమస్యగా ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ వెలిగొండ తొలి దశ సోమవారం ప్రారంభం కావడంతో మార్కాపురం ప్రాంత ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా.. సుమారు 30 ఏళ్ల అనంతరం అదే ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి హోదాలో జాతికి అంకితం చేయడం విశేషంగా నిలిచింది. తొలి దశ ప్రారంభోత్సవంలో భాగంగా కృష్ణా జలాలను విడుదల చేయడంతో మార్కాపురం ప్రాంతంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



దిశగా కీలక అడుగు పడింది. తొలి దశ ద్వారా కృష్ణా జలాలు నల్లమలసాగర్‌కు చేరుతున్నాయి. ఈ సందర్భంగా వెలిగొండ రెండో దశను 2028 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో వెలిగొండ ద్వారా మరింత విస్తృతంగా సాగు, తాగునీటి ప్రయోజనాలు అందనున్నాయని ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రెండేళ్ల పాలనను ఇంటింటికి వివరిస్తున్న నాయకులు




**ఉలవపాడు, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

మండలంలోని వీరేపల్లి గ్రామంలో రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కంరాజు నరేష్ వర్మ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేపల్లి తూర్పు ఎస్టీ కాలనీలో బూత్ నెంబర్ 259 లో ఇంటింటికి వెళ్లి రెండేళ్ల కూటమి పాలన అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాల కరపత్రాలను గృహాల వారికి అందజేశారు. ప్రజలకు ప్రభుత్వ విజయాలను వివరిస్తూ, క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలు, ప్రజల సలహాలు మరియు అభిప్రాయాలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ తాటితోటి ప్రభాకరరావు, టీడీపీ నాయకులు మోదుగుల గురవయ్య, పొట్టేళ్ల వెంకటస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపూడి శివ, ఎండ్లూరి సునీల్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో అర్జీల స్వీకారం



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అమలాపురం పురపాలక సంఘ పరిధిలోని మహిపాలవీధి స్వర్ణ వార్డు ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కు స్థానిక ప్రజలు 14 అర్జీలను అందజేశారు. కొత్తగా రోడ్లు,డ్రెయిన్లు ఏర్పాటు, పారిశుద్ధ్యం,త్రాగు నీటి సమస్యలు,వీధి దీపాలు సమస్యలు,ఇంటి పన్నులకు సంబంధించిన సమస్యలపై స్థానిక ప్రజలు తమ అర్జీలను మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు.సాధ్యమైనంత త్వరగా గ్రీవెన్స్ లో అందచేసిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని అర్జీదారులకు ఆయన తెలియజేశారు.స్థానిక ప్రజలు అందజేసిన అర్జీలపై సంబందిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

## ఎంపీ ఎమ్మెల్యేలతో ఆటోనగర్ కార్మికుల సమావేశం



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

జిల్లా ఇంచార్జ్ నాగ శ్రీనివాస్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఆటోనగర్ కోసం 500 మంది కార్మికులతో భారీ సమావేశం ఆటోనగర్ ఏర్పాటు పైన చర్చించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు, ఎం పి హరీష్ మాధురి ని కలిసి ప్రభుత్వం ఆటోనగర్ పైన దృష్టి పెట్టాలని సభ్యులను కోరడం జరిగింది. ఎమ్మెల్యే ఆనందరావు కలెక్టర్ తో మాట్లాడి రేపు మధ్యాహ్నం మూడు గంటలకి కార్మికులతో కలిసి మాట్లాడతాననీ ఈ సమావేశంలో మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, సెక్రటరీ యిండూరి నాగబాబు,తిక్కిరెడ్డి రాంబాబు, సంగినీడి బాబులు, యార్ర సతీష్ , సుందరనీడి వెంకటేశ్వరరావు,రవి, కల్వకులను వెంకటరత్నం, డీజిల్ మెకానిక్ అసోసియేషన్ స్పేర్ పార్ట్స్ అసోసియేషన్ లేతు వర్కర్స్ అసోసియేషన్ గ్యాస్ వెల్డింగ్ అసోసియేషన్ డిసి ఎలక్ట్రిషన్ అసోసియేషన్ వెహికల్ పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.1,60,894/- లు


**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 31**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.1,60,894/-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్లు అమ్మకం ద్వారా జామ రూ. 64,660/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా 30,290/- లు, స్వామివారి పంచామృత అభిషేకమునకు రూ.5,516/- లు, శాశ్వత అన్నదాన పథకమునకు రూ.43,880/- లు, స్వామివారికి శ్రీపాద కానుకలు రూ.16,548/- లు వచ్చినట్లు తెలిపారు.

# 'ఆయా షేర్' తర్వాత.. ఏం ప్లాన్ చేశారయ్యా

నాని 'ది ప్యారడైజ్' నుంచి ఫస్ట్ వచ్చిన 'ఆయా షేర్' పాట తన పని చేసేసింది. సినిమా ఎలా ఉండబోతోందనే విషయాన్ని పూర్తిగా చెప్పకుండానే, నాని పాత్రను ఒక రేంజ్‌లో పరిచయం చేశారు. అనిరుధ్ మ్యూజిక్, కాసర్ల శ్యామ్ లిరిక్స్ కూడా పాటను జనాల్లోకి తీసుకెళ్లాయి. ఇప్పుడు రెండో సింగిల్ దగ్గరకు వచ్చేసరికి అదే టీమ్ నుంచి మరో చిన్న హింట్ బయటకు వచ్చింది. ఈసారి కాసర్ల శ్యామ్ ముందుగా ఓ క్లారిటీ ఇచ్చాడు. రెండో పాట ఫైనల్ అవుట్‌పుట్ విన్న తర్వాత "DJ Anirudh bolthe.. Lit K Ramp" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. అనిరుధ్, నాని, శ్రీకాంత్ ఓదెలతో పాటు 'ది ప్యారడైజ్' టీమ్‌ను ట్యాగ్







చేశాడు. పాట పేరు కానీ, ట్యూన్ ఎలా ఉంటుందనే విషయం కానీ చెప్పలేదు. కానీ ఫైనల్ వెర్షన్ రెడీ అయిందనే విషయం మాత్రం ఈ పోస్ట్‌తో బయటకు వచ్చింది. ఇక్కడ మేకర్స్ ఎలాంటి పాటను ఎంచుకున్నారన్నది హాట్ టాపిక్ గా మారింది'ఆయా షేర్'ను రెగ్యులర్ సినిమా పాటలా వదలకుండా, నాని పాత్ర జడల్ ప్రపంచాన్ని ముందుగా పరిచయం చేసేలా తీసుకొచ్చారు. అందుకే రెండో పాట కూడా కథలో ఏ భాగాన్ని ముందుకు తీసుకొస్తుందన్నది తెలియాల్సి ఉంది. పైగా ఈ పాటకు కూడా కాసర్ల శ్యామ్ పనిచేయడం మరో కామన్ పాయింట్. 'ఆయా షేర్'లో ఆయన వాడిన పదాలు, అనిరుధ్ ఇచ్చిన బీట్ కలిసి ప్రత్యేకమైన స్టైల్‌లో వెళ్లాయి. ఇప్పుడు అదే ఇద్దరూ మరోసా( కలవడంతో మొదటి పాట తరహాలోనే వెళ్తారా, లేక పూర్తిగా వ టోన్ పట్టుకుంటారా అన్నది పాట వచ్చాకే తెలుస్తుంది. 'దసరా తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న సినిమా కావడంతే 'ది ప్యారడైజ్' ప్రతి అప్డేట్‌ను మేకర్స్ కాస్త ప్లాన్‌తోనే బయటకు తీసుకొస్తున్నారు. ఒకేసారి ఎక్కువ విషయాలు చెప్పకుండా, ముందు నాని లుక్, తర్వాత 'ఆయా షేర్', ఇప్పుడు రెండో సింగిల్ అంటూ ఒక్కోటి బయటకు వస్తోంది. ప్రస్తుతం రెండో పాటకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా చెప్పలేదు. అయితే ఫైనల్ అవుట్‌పుట్ వరకు పని వచ్చేసిందని కాసర్ల శ్యామ్ పోస్ట్‌తో క్లియర్ అయింది. 'ఆయా షేర్'తో మొదటి పాటను ఒక రూట్‌లో తీసుకెళ్లిన టీమ్, ఇప్పుడు రెండో పాట కోసం ఏం ప్లాన్ చేసిందన్నదే నెక్స్ట్.

## 15 ఏళ్లకే సంచలనం.. దులీప్ ట్రోఫీలో 57 ఏళ్ల రికార్డు బద్దలుకొట్టిన వైభవ్ సూర్యవంశీ

**15 ఏళ్ల 175 రోజులకే హాఫ్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించిన యువ బ్యాటర్**

**సెంట్రల్ జోన్‌పై కేవలం 42 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి**

**గత మ్యాచ్‌లో బౌలర్‌గా రాణించిన యువ సంచలనం**

**తాజా మ్యాచ్‌లో కెప్టెన్సీ కూడా నిర్వహణ**



భారత దేశవాళీ క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. తన అద్భుతమైన బ్యాటింగ్‌తో ఇప్పటికే పలుమార్లు వార్తల్లో నిలిచిన ఈ కుర్రాడు, తాజాగా మరోసారి చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ 2026 సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ తరపున ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. కేవలం 15 ఏళ్ల 175 రోజుల వయసులో హాఫ్ సెంచరీ చేసి, 57 ఏళ్ల సుదీర్ఘ రికార్డును బద్దలుకొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్, ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. కేవలం 42 బంతుల్లోనే సిక్సర్ బాది తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. తద్వారా దులీప్ ట్రోఫీ చరిత్రలో అత్యంత పిన్న వయసులో హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు 1969లో లక్ష్మణ్ సింగ్ పేరిట ఉండేది. అప్పుడు ఆయన 16 ఏళ్ల 23 రోజుల వయసులో ఈ ఘనత సాధించారు. ఇప్పుడు వైభవ్ ఆ రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో పియూష్ చావ్లా (16 ఏళ్ల 307 రోజులు) మూడో స్థానంలో ఉన్నాడు.

**బ్యాటింగే కాదు, కెప్టెన్సీ కూడా..**

ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో వైభవ్ తన నాయకత్వ పటిమను కూడా ప్రదర్శించాడు. ఈస్ట్ జోన్ రెగ్యులర్ కెప్టెన్ ఇషాన్ కిషన్ కుడి చేతి మణికట్టుకు గాయం కావడంతో మైదానం వీడాల్సి వచ్చింది. ఆ సమయంలో సుమారు గంటపాటు వైభవ్ జట్టుకు తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు.

**ఆల్‌రౌండ్ నైపుణ్యం**

క్వార్టర్‌ఫైనల్‌లో నార్త్ ఈస్ట్ జోన్‌పై బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ, వైభవ్ తన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో కేవలం మూడు ఓవర్లు బౌలింగ్ చేసి 11 పరుగులిచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్ గురించి బీసీసీఐ పంచుకున్న వీడియోలో వైభవ్ మాట్లాడుతూ.. "ఏ బ్యాటర్‌ను అడిగినా బౌలింగ్ చేయడం కూడా ఆస్వాదిస్తారు. వికెట్లు పడని సమయంలో ఇషాన్ భయ్యా నన్ను 2-3 ఓవర్లు వేయమన్నారు. నాతో బౌలింగ్ చేయించడం కొంత రిస్క్ అని భావించారు, కానీ నేను వికెట్లు తీయగలనని అతనికి తెలియదు" అని నవ్వుతూ చెప్పాడు. "నాకు తక్కువ ఓవర్లే దొరుకుతాయని తెలుసు. అందుకే నా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి, ఒకే స్పాట్‌లో బంతులు వేయడానికి ప్రయత్నించాను" అని తన ఆలోచనా విధానాన్ని వివరించాడు. మొత్తంగా బ్యాటింగ్, బౌలింగ్, కెప్టెన్సీతో వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్‌లో భవిష్యత్ తారగా ఎదుగుతున్నాడు.

## బెల్జియం చేతిలో ఓడిన భారత్.. హాకీ వరల్డ్ కప్‌లో ఎనిమిదో స్థానంతో సరి



హాకీ వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో భారత్ ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. శుక్రవారం వావ్రేలోని బెల్ఫియస్ హాకీ అరెనాలో జరిగిన హోరాహోరీ పోరులో ఆతిథ్య బెల్జియం జట్టు షూటౌట్‌లో 4--3 తేడాతో భారత్‌పై విజయం సాధించింది. నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరు జట్లు 3--3తో సమంగా నిలవడంతో విజేతను తేల్చేందుకు షూటౌట్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. చివరి క్షణంలో భారత జట్టు సాధించిన అద్భుతమైన గోల్‌తో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ మొత్తం ఎనిమిది గోల్స్‌తో మెరిశాడు. అర్జెంటీనా ఆటగాడు డోమెనెతో కలిసి ఆయన టాప్ స్కోరర్ల జాబితాలో నిలిచాడు.

**ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్..**

శుక్రవారం నాటి పోరులో అభిషేక్ గోల్ కొట్టి భారత్‌కు శుభారంభం అందించాడు. మన్‌ప్రీత్ సింగ్ అందించిన పాస్‌ను అభిషేక్ షాట్‌తో బెల్జియం గోల్‌కీపర్ వాన్స్‌ను దాటించి గోల్ సాధించాడు. రెండో క్వార్టర్‌లో బెల్జియం వరుసగా 2 గోల్స్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రొమాన్ డువెక్సాట్(22వ నిమిషం), హ్యూగో లాబోచరే (23వ నిమిషం) గోల్స్ చేసి ఆతిథ్య జట్టుకు 2-1 ఆధిక్యాన్ని అందించారు. ద్వితీయార్ధం ప్రారంభమైన వెంటనే భారత్ కౌంటర్ అటాక్ చేసింది.

హర్మన్‌ప్రీత్ పెనాల్టీ కార్నర్‌ను అద్భుతమైన డ్రాగ్-ఫ్లిక్‌తో గోల్‌గా మలచి స్కోరును 2---2తో సమం చేశాడు. నాలుగో క్వార్టర్‌లో బెల్జియం ఆటగాడు నికోలస్ డి కెర్పెల్ మరో గోల్ సాధించి స్కోర్‌ను 3-3కి చేర్చాడు. మ్యాచ్ ముగియడానికి 26 సెకన్లుండగా భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ మరోసారి గోల్ కొట్టి స్కోరును 3-3తో సమం చేయడంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది.

**షూటౌట్‌లో తలవంచిన భారత్..**

బెల్జియం తరఫున టామ్ బూన్, ఆర్థర్ డి స్లూవర్, అలెజాండ్రిక్ హెండ్రిక్స్, రొమాన్ డువెక్సాట్ గోల్స్ సాధించి తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ ఓటమితో ప్రపంచ కప్‌లో భారత్ ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకోగా, ఆతిథ్య బెల్జియం ఏడో స్థానాన్ని కైవసం చేసుకుంది.

## 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్‌లో తిలక్.. శ్రేయస్‌కు టెన్షన్





వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని టీమ్ఇండియా ఇప్పటి నుంచే జట్టు కూర్పుపై కసరత్తు చేస్తోంది. నంబర్-4లో కీలకంగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ యువ బ్యాటర్ తిలక్ వర్మను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కొత్త కాంబినేషన్‌పై ఫోకస్ పెట్టినట్లు సమాచారం. దక్షిణాఫ్రికా బౌన్సీ పిచ్‌లపై శ్రేయస్ ప్రదర్శన, ఫిట్‌నెస్, ఫీల్డింగ్ అంశాలను మేనేజ్‌మెంట్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు టాప్-6లో లెఫ్ట్‌హ్యాండర్ లేకపోవడంతో తిలక్‌కు అదనపు అడ్వాంటేజ్ ఉంది. హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి గాయాల నేపథ్యంలో తిలక్ తన ఆఫ్‌స్పిన్‌ను కూడా మెరుగుపరుచుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ సూచించినట్లు సమాచారం. తిలక్ భారత్ తరపున 59 టీ20లు, 5 వన్డేలు ఆడాడు. దేశవాళీ లిస్ట్-ఏలో 52 మ్యాచ్‌ల్లో 2,142 పరుగులు, 6 సెంచరీలతో 47.60 సగటు నమోదు చేశాడు. అక్టోబర్ న్యూజిలాండ్ వన్డే సిరీస్ నుంచే వరల్డ్‌కప్ ప్రణాళికలు అమలు చేసే అవకాశం ఉంది.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776